క్లుప్తంగా

నేడు సత్య సాయిబాబా రథయాత్ర

పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్‌లోని భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర బుధ వారం నిర్వహించనున్నట్లు కమిటీ కన్వీనర్ జి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. సత్య సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ గురువారం వరకు మన పల్నాడు జిల్లాలోని అన్నీ గ్రామాల్లో పట్ట ణాల్లో ఈ రథయాత్ర నిర్వహించడం జరుగు తుందన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



పిడుగురాళ్ల: సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు తెలగపల్లి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులోని సివిల్ సప్లయీస్ గూడెం ఇన్‌చార్జి ఆసిఫ్‌కు వినతిపత్రాన్ని మంగ ళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సాధించుకున్న జీఓలను రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చూస్తున్నట్లు చెప్పారు.

ప్రత్యేక అలంకరణలో కుమారస్వామి



పిడుగురాళ్ల: పట్ట ణంలోని పిల్లుట్ల రోడ్డులోని నాగుల గుడిలో మంగళ వారం ఆషాఢ శుద్ధ షష్ఠి, కుమార షష్ఠి సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిం చారు. భక్తులు విశే షంగా హాజరై అభిషేక మహోత్సవంలో పాల్గొ న్నారు. పుణ్య దంపతులు హాజరై పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆలయ పురోహి తులు వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల దర్శనార్థం స్వామికి ప్రత్యేక పూలతో విశేష అలంకరణ పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు హాజ రైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా చిలుకూరి శ్రీనివాసరావు



రెంటచింతల: ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా చిలుకూరి శ్రీనివాసరా వును నిమిస్తూ జిల్లా పరి షత్ సీఈఓ వి.జ్యోతి బసు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఎంపీడీఓగా విధులు నిర్వహిం చిన కె. సరోజినిదేవి జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయడంతో డెప్యూటీ ఎంపీడీఓగా పని చేస్తున్న శ్రీనివాసరావును ఇన్‌చార్జిగా నియమించడంతో ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

నాగేశ్వరరావు మాస్టార్ సేవలు ప్రశంసనీయమం



రెంటచింతల: స్థానిక లాల లజపతిరాయ్(ఎల్ ఎల్ఆర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాళం నాగేశ్వరరావు విద్యాభివృద్ధికి అందిం చిన సేవలు ప్రశంసనీయమని స్కూల్ కర స్పాండెంట్ డాక్టర్ ఎన్.మధుబాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎల్ఎల్ఆర్ పాఠశాలలో నాగేశ్వరరావు మాస్టార్ సన్మానసభ నిర్వహిం చారు. కార్యక్రమంలో వైఆర్ఎస్ హెచ్ఎం చం ద్రం, ఉపాధ్యాయులు గొట్టం మల్లికార్జున రెడ్డి, పల్నాటి శ్రీనివాసరావు, బద్దిగం ఈశ్వ ర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పల్లెర్ల నాగి రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిడుగురాళ్ల: పట్టణ పరిధిలో విద్యుత్ సరఫ రాకు బుధవారం అంతరాయం కలుగుతుం దని పట్టణ ఏఈ సైదారావు మంగళవారం తెలిపారు. పట్టణ పరిధిలోని కొండమోడు సబ్ స్టేషన్‌లోని 11 కె.వి. ఫీడర్‌లో లైన్లు మరమ్మ తులు దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉం డదని చెప్పారు. శ్రీనివాస కాలనీ, బ్రహ్మానంద రెడ్డి కాలనీ, మారుతీ మహాలక్ష్మి వెనక వైపు ప్రాంతాల్లో, డ్రైవర్స్ కాలనీ, పీడబ్ల్యూడీ కాల నీ, జానపాడు మెయిన్ రోడ్డు, రైల్వే స్టేషన్ పక్కన ఎస్టీ కాలనీ వినియోగదారులు సహక రించాలని కోరారు.

డెంగీపై అవగాహన అవసరం



రెంటచింతలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రెంటచింతల: డెంగీపై అవగాహన ర్యాలీ మంగ ళవారం నిర్వహించారు. డెంగీ నివారణ మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి నేతృ త్వంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు గ్రామ పురవీ ధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు సీహెచ్ అంకమ్మరావు మాట్లాడుతూ ఆరోగ్య, ఆశ కార్యకర్తలు జూలై ఒకటి నుంచి 30వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి ఏడిస్ దోమ లార్వాలను గుర్తించి వాటిని(కీటక జనిత వ్యాధి) నిర్మూలించ డంలో భాగంగా నిల్వ ఉన్న నీటిని గుర్తించడం, వాటిని శుభ్రపరచడం, నీటి నిల్వలపై మూతలు పెట్టడం వంటి చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, భరించలేని తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించటం, చర్మంపై దద్దుర్లు, కనుగుడ్డును కదపలేనంతగా కళ్ల నొప్పి వంటి లక్షణాలు డెంగీ వ్యాధి లక్షణాలుగా గుర్తిం చి వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిం చారు. దోమలు కారణంగా వ్యాపించే డెంగీ, మలేరియా, చికెన్ గునియా, బోధకాలు వంటి వ్యాధుల గురించి గ్రామాలలో ప్రజలకు వివరిం చి ఫ్రైడేను డ్రైడేగా పాటించాల్సిందిగా సూచించా లన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి.ప్రదీప్ కుమా ర్‌రెడ్డి, డాక్టర్ రమాదేవి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ.ఆంజనేయులు, ఫార్మాసిస్ట్ మౌనిక, ఆరోగ్య కార్యకర్తలు ఖాసిం, రంజాన్‌బి, రమాదేవి, ప్రమీల, విజయలక్ష్మి, శిరీషా, సౌభాగ్యవతి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా



పిడుగురాళ్ల ఆర్ అండ్ బీ బంగ్లా వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పిడుగురాళ్ల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళ వారం ధర్నా నిర్వహించారు. పట్టణంలో నిర సన ర్యాలీ నిర్వహించారు. సంఘం మండల కన్వీనర్ తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అదేవి ధంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, రిటై ర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కారి ్మకులను వెంటనే పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల నాలుగో తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని, అదేవి ధంగా జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు కార్యక్రమంలో కార్మికులు కోపూరు విజయ్, ప్రతాప్, రమేష్, వెంకయ్య, కొక్కెర శ్రీను, వేముల శ్రీనివాసరావు, తిరుపతిరావు, నాగరాజు, మధుబాబు, గద్దె శ్రీను, దేవరకొండ మార్తమ్మ, బత్తుల రామారావు, సురేష్, అనంత లక్ష్మి, కోటేశ్వరి, దేవుళ్ల పరమేష్, మేరీ, ప్రసన్న , అనూష, గోవిందమ్మ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే యరపతినేని, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

దాచేపల్లి: మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో బాధితులకు మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలోని చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ పరి ధిలో నిర్వహిస్తున్న మైనింగ్‌లో నేపథ్యంలో బ్లాస్టింగ్ వలన సమీప నివాస గృహాలు దెబ్బతిన్నాయి. దీం తో 105 గృహాలకు ఒక్కో ఇంటికి రూ.30 వేల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెక్కులు అందించారు. చెట్టి నాడ్ సిమెంటు, భవ్య సిమెంట్స్ ఫ్యాక్టరీల్లో కొత్తగా 20 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియా మక పత్రాలను అందించారు. ఫ్యాక్టరీల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తమ వంతు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యరపతినేని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పురం శెట్టి పరంజ్యోతి, బెల్లంకొండ బద్రి, నర్రా పుల్లయ్య, గోళ్ళ నారాయణ, తోట వెంకటేశ్వర్లు, పగడాల భాస్కరరావు, షేక్ వలి, తంగేళ్ల శ్రీనివాసరావు, కోరే రామారావు, వేముల తిరుమల కుమారు, షేక్ జానీ భాష, నాయబ్ అబ్దుల్లా పాల్గొన్నారు.

వైద్యులను గౌరవించుకోవడం మన బాధ్యత



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం



రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సభ్యులు



మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డిలను సన్మానిస్తున్న సిబ్బంది

మాచర్ల రూరల్: వైద్యులను గౌరవించుకోవటం మనందరి బాధ్యత అని రోటరీ క్లబ్ అధ్యక్షులు కుమ్మర సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక వైభవ్ రెసిడెన్సీ హాలులో వైద్యులను సన్మానించారు. కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు ఎస్.మురహరిరావు, కొండ వీటి రామకోటయ్య, మూడావత్ దశరథ్ చౌహాన్, గోనుగుంట్ల శ్రీకాంత్, మందా వంశీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్‌కు చెం దిన కోటేశ్వరరావు, వెంకట్రామయ్య, రోటరీ క్లబ్ పాస్ట్ అధ్యక్షులు కొండవీటి కృష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, కన్నెగంటి భాస్కరాచారి, చెరుకూరి నరసిం హారావు, కోనేరు శంకర్, ఆడిటర్ మస్తాన్, నాగేశ్వ రరావు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ..

దేవుడికి ప్రతి రూపాలై సమాజంలో అత్యున్నత స్థాయి కలిగిన వైద్యులను అభినందించుకోవటం చాలా ఆనందదాయకమని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ వైద్యులు గుర్రం రాజశేఖర్‌రెడ్డి, మురహ రిరావు, రవితేజ హాస్పిటల్ గోనుగుంట్ల శ్రీకాంత్, సుష్మ, సౌమ్యలను ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, వీసీఐ మెంబర్ మేడం నాగేశ్వర రావు, రీజనల్ సెక్రెటరీ చుండూరు సత్యనారా యణ, నేరెళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

రెంటచింతల: స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, డాక్టర్ ప్రదీప్ కుమార్‌రెడ్డి సిబ్బందితో కలిసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా మెడి కల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో డాక్టర్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. పీహెచ్ సీకి మనపై ఎంతో నమ్మకంతో వచ్చే పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించేం దుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలందించటంలో ఎస్‌బీఐ ముందంజ



కేక్ కట్ చేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ సతీష్‌కుమార్

మాచర్ల రూరల్: బ్యాంకు ఖాతాదారులకు సకా లంలో నాణ్యమైన సేవలు అందిస్తూ, సేవా భావంతో పనిచేసే సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా అని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం ఎస్‌బీఐ ఆవి ర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బ్రాంచి ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఖాతా పుస్తకాల నిర్వహణ నుంచి ఖాతాదారులకు ఆధునిక, సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పులకనుగుణంగా డిజిటల్ సేవలం దిస్తున్నామని, కరెంట్ ఖాతాలు, పర్సనల్, ఉద్యో గుల శాలరీ, పింఛన్ వంటి విస్తృతమైన సేవలతో పాటు రైతులకు, తక్కువ ప్రీమియంతో బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్సులూ అందిస్తున్న ఘనత ఒక్క ఎస్‌బీఐకే దక్కుతుందన్నారు. పల్నాడు జిల్లాలోనే మాచర్ల శాఖ అత్యధిక ఖాతాలున్న బ్యాంకు అని ఇలాంటి శాఖలో ఉద్యోగ బాధ్య తలు ఎంతగానో అనుభవాన్ని అందిస్తాయని, ఖాతాదారులకు మరింత విస్తృతమైన సేవలందిం చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు అశోక్ కుమార్, సునీల్ కుమార్, పున్నారావు, యశ్వంత్, రత్నశ్రీ, శిరీష, చంద్రమో హన్, సందీప్, బాబునాయక్ పాల్గొన్నారు.

న్యూటన్స్ కళాశాలలో సైబర్ క్రైంపై అవగాహన

మాచర్ల రూరల్: సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని నేషనల్ సైబర్ క్రైం చీఫ్ అడ్వైజర్ ప్రదీప్ కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని న్యూటన్స్ ఇంజి నీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను కొంతమంది అడ్డదారిలో అక్రమ సంపాదనకు అల వాటుపడి సైబర్ క్రైంకు పాల్పడుతున్నారన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పం దించకుండా ఉండాలని కోరారు. ముఖ్యంగా ఓటీ పీలు తెలియజేయకుండా ఉండాలని సూచించారు. తెలియని మెసేజ్‌లు క్లిక్ చేయటం వంటివి చేయ కూడదని వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందన



మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా వెళుతున్న ఉపాధ్యాయులు, బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమం మంగ ళవారం జరిగింది. పాఠశాలలో గణితం, సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పూర్ణచంద్రరావు, ఏజేఎం శ్రీనివాసరావులు అచ్చంపేట మండలం మాదిపాడు, ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొం దారు. వీరితో పాటు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జీ రమేష్ సత్తెనపల్లి మండలం కట్ట మూరుకు బదిలీ అయ్యారు. పాఠశాలకు చెందిన మరో 9 మంది ఉపాధ్యాయులు బదిలీ కావటంతో వారందరికీ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.ఎస్.సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఏఈ శ్రీనివాసరావుకు సత్కారం

అమరావతి: మండలంలో సుదీర్ఘకాలం హౌసింగ్ ఏఈగా పనిచేసి సోమవారం పదవీ విరమణ చేసిన శ్రీనివాసరావు మండల ప్రజలకు అందిం చిన సేవలను గుర్తించి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం సన్మానించారు. విశ్రాంత ఏఈ శ్రీనివాసరావును క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, నాయ కులు వెంపా వాసు, విన్నకోట వాసు తదితరులు ఆయనను సత్కరించి ప్రజలకు అందించిన సేవ లను కొనియాడారు.

పెరికపాడు పేదలకు సాగు భూమి ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు

క్రోసూరు: పెరికపాడు గ్రామంలో సాగు భూమి లేని పేదలకు సాగు భూమిని ఇవ్వాలని వ్యవ సాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళ వారం పెరికపాడు పేదలతో కలిసి సాగు భూమిని ఇవ్వాలని తహసీల్దార్ వీవీ నాగరాజుకు వినతి పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ పెరికపాడు గ్రామ పరిధిలోని అడవి సరిహద్దు ప్రాంతంలో అన్ సర్వే రెవెన్యూ భూమి ఉన్నట్లుగా గతంలో పేదలు ఆందోళన చేసిన సంద ర్భంలో రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు చెప్పారు. అప్పటి నుంచి సాగు భూమి లేని పేదలు ఆ భూమిని అర్హత కలిగిన వారికి పంచాలని ఆందోళనలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద లకు భూమిని పంచుతామని అప్పటి అధికార పార్టీ నాయకులు హామీ కూడా ఇవ్వటం జరిగిందన్నారు. ఇప్పటికైనా అర్హత కలిగిన పేదలకు సాగు భూమిని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సం ఘం నాయకులు టి.హనుమంతరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు ముత్యాల పోలు, పేదలు తదితరులు పాల్గొన్నారు.

గుక్కెడు నీటి కోసం అవస్థలు

- క్రోసూరు చెరువులో ఐదునెలలుగా నీళ్లు లేని పరిస్థితి
- అరకొరగా పంచాయతీ టాంకర్ల ద్వారా సరఫరా
- బావులు, బోర్లలో నీళ్లు లేక అడుగంటిన దుస్థితి
- వర్షాలు పడటం, సాగర్ నీళ్లు విడుదలైతేనే చెరువుకు నీళ్లు
- చేపల కోసం చెరువులో నీటిని జనవరిలోనే వదిలిన వైనం
- పట్టించుకోని మైనర్ ఇరిగేషన్ అధికారులు



క్రోసూరులోని బావులలో అడుగంటిన జలాలు

క్రోసూరు: గుక్కెడు నీటి కోసం క్రోసూరు గ్రామ ప్రజలు వర్షం కోసం, సాగర్ కాలువ రాక కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. బావుల్లో, బోర్లలో, ఎక్కడా నీళ్లు లేక భూ గర్భజలాలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. ఐదు నెలలుగా నీళ్ల కోసం గ్రామంలోని ప్రజల అవస్థలు ఇవి. క్రోసూరుకు 500 ఎకరాలలో అతిపెద్ద సామాజిక చెరువు ఉంది. దానిలో చేపలు పట్టడానికి జనవరి నెలలోనే చెరువు నీళ్లు బయటకు వదిలేశారు. అప్పటి నుంచి చెరువు పూర్తిగా ఖాళీ అయింది. కనీసం పశువులకు కూడా నీళ్లు దొరకటం లేదు.

ట్యాంకర్ల ద్వారా అరకొరగా...

గ్రామంలో నీటి ఎద్దడి బాగా ఉండటంతో పం చాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా వీధుల్లో నీళ్లు సరఫరా చేస్తున్నారు. ప్రతి రోజు రెండు ట్యాం కర్ల ద్వారా సుమారు 15 వీధులకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. కానీ అరకొరగా సరఫరా చేస్తున్న ఆ నీళ్లు సరిపోవడం లేదని, అందరికీ అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

క్రోసూరు గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా, రైతులకు సాగునీరు అందిస్తున్న అతిపెద్ద పురాతన చెరువు నేడు నీళ్లు లేక విలవిలలాడుతుండటంతో గ్రామ ప్రజలకు కూడా నీళ్లు అదే పరిస్థితి వచ్చింది. వర్షాకాలంలో వర్షాలు పడితే ఎగువన పొంగి వచ్చిన నీటితో చెరువుకు నీళ్లు చేరతాయి. లేదా సాగర్‌కెనాల్స్ కాలువలకు నీళ్లు వదిలేతేనే చెరువుకు నీళ్లు చేరతాయి. ప్రస్తుతం అడపాదడపా చినుకులు పడటమే కానీ జూలై నెల వచ్చినప్పటికీ వర్షాలు ఎప్పుడు కురుస్తాయా, సాగర్‌కు నీళ్లు ఎప్పుడు వస్తాయా అని గ్రామ ప్రజలు, రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు సరియైన వర్షాలు క్రోసూరులో లేవనే చెప్పవచ్చు. చెరువులో నీళ్లు వెళ్లబెట్టకుండా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రజలు చెప్పుకుంటున్నారు. కానీ పట్టించు కునే అధికారులు లేకపోవటంతో ప్రజలు దేవుడి వైపు చేతులు చాచి కరుణించమని వేడుకుం టున్నారు.



పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

తీర్మానం అమలు చేయాలి



చెరువులో నీళ్లు ఉంటే బావుల్లో, బోర్లలో నీళ్లు వస్తాయి. చెరువును మం చి నీటి చెరువు, సాగునీటి చెరువుగా (రెండు భాగాలు) చేయాలని తీర్మానం చేసి ఏళ్లు గడుస్తుంది. అలా చేస్తేనే క్రోసూరుకు నీటి ఎద్దడి సమస్య పోతుంది.

– పోతుగంటి లక్ష్మి, క్రోసూరు

అందరికీ అందటం లేదు



మేము చెరువుకు దగ్గర బజారులోనే నివసించే వాళ్లం. చెరువులో నీళ్లు లేక పోవటంతో బోర్ల లోనూ నీళ్లు రావటం లేదు. పంచాయతీ ట్యాంకర్లు పెట్టినా ఆ నీళ్లు అందరికీ అందటం లేదు.

– షేక్ అస్రఫున్, క్రోసూరు

శాశ్వత పరిష్కారం చూపాలి



పంచాయతీ అధికారులు, ఉన్నతాధికారులు క్రోసూరు చెరువు నీటిపై శాశ్వత పరి ష్కారం చూపాలి. నీళ్లు మొత్తం వదిలిపెట్టటంతో భూగర్భ జలాలు లేకపోవటంతో నీళ్లు లేక అవస్థలు పడుతున్నాం. అధికారులు సీరియస్‌గా పట్టించుకోవాలి.

– షేక్ జానీ బేగం, క్రోసూరు

ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయం

ఎంఈఓ సత్యనారాయణ



దర్శి నిర్మల, రహంతుల్లాలను సన్మానించిన హెచ్‌డబ్ల్యూ పాఠశాల ఉపాధ్యాయ బృందం

పెదకూరపాడు: ఉపాధ్యాయులు దర్శి నిర్మల, రహంతుల్లాలు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని పెదకూరపాడు ఎంఈవో సత్యనా రాయణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదకూ రపాడు గ్రామంలోని హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా దర్శి నిర్మల, రహంతుల్లాలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం వేరే పాఠశాలకు బదిలీ అయ్యారు. వీరు హెచ్ డబ్ల్యూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఎంతో కృషి చేసి తల్లితదండ్రుల మన్ననలు పొం దారు. వారి సేవలను అభినందిస్తూ మంగళవారం హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో హెచ్ఎం రాయపూడి సాంబశివరావు, శీలంనేని సాంబశివరావుల ఆధ్వ ర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సత్యనారా యణ, గ్రామ పెద్దలు బెల్లంకొండ రాంగోపాల రావు, బెల్లంకొండ శేషగిరి, షేక్ ముస్తఫాలు పాల్గొన్నారు. ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయ బృం దం వారిని దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మా నించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఉపా ధ్యాయులు దర్శి నిర్మల, రహంతుల్లాల సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావం తో విధులను నిర్వహించటం తమ కర్తవ్యంగా భావించాలన్నారు. గత 8 సంవత్సరాలలో తమకు సహకరించిన గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదం డ్రులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

బోరు పంపు ఏర్పాటు

అమరావతి: మండల కేంద్రమైన అమరావతి మొదటివార్డు పూజారి వీధిలో మండల పరి షత్ ఆధ్వర్యంలో మంగ ళవారం బోరు పంపు ఏర్పాటు చేశారు. తొలుత మండల పరి షత్ అధ్యక్షుడు మేకల హనుమంతరావు, ఎం పీడీవో పార్వతి, బీజేపీ నాయకులు మద్ది ధాత్రి నారాయణ, మేకల శివ శంకర్‌లతో పాటు నల్లి బోయిన శేఖర్ పాల్గొని భూమి పూజ చేశారు.